
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 02, నవంబర్ 2023 పేజీలు: 04



# మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్ గూటికి

## కాంగ్రెస్, బీజేపీ నాయకులు

పాలకుర్తి (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 01:

నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌కు జై కొడుతున్నారు. మిగతా 2లో..






# దొరల ప్రభుత్వానికి స్వస్తి పలకాలి

- ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు మాయం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం
- ఒకే గొడుగు కింద బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం నాటకం
- ధరణి పోర్టల్‌తో పేద రైతులకు 20లక్షల మందికి అన్యాయం
- కీలక శాఖలు ముఖ్యమంత్రి కేసీఆర్ బందీలో
- ప్రజల పక్షాన ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ స్కీములు
- కల్వకుర్తిలో కసిరెడ్డి నారాయణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -చారకొండ వెంకటేష్ నవంబర్ 1:

తెలంగాణ రాష్ట్రంలో దొరల ప్రభుత్వానికి స్వస్తి పలికే రోజులు దగ్గరపడ్డాయని కేసీఆర్ కుటుంబ పాలనకు చెమర గీతం పాడాలని దేశ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ విజయభేరి భారీ బహిరంగ సభకు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, పెద్దలు తండోపతండాలుగా సభ ప్రాంగణానికి చేరుకున్నారు. కల్వకుర్తి పట్టణం ప్రధాన రహదారి లన్ని కాంగ్రెస్ ప్రజానీకంతో దారులన్నీ రద్దీగా మారాయి. పట్టణంలోని నలుమూలల ఎటు చూసినా కాంగ్రెస్ జెండాలతో మిగతా 2లో..

## రాజకీయాల్లోకి వచ్చింది సేవ చేయడానికే..

- దాచుకోవడానికో.. దోచుకోడానికో కాదు..
- హనుమండ్ల ఝాన్సీ యశస్వినీరెడ్డి

2





# బీఆర్ఎస్‌కు దివ్యాంగుల సంపూర్ణ మద్దతు

- ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు


ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ నవంబర్ 1:

నియోజకవర్గంలో ఎమ్మెల్యే గువ్వల బాల రాజుకు మద్దతు పూర్తి స్థాయిలో ఉంటుందని దివ్యాంగులు ముక్తకంఠంతో తెలిపారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు కలిసి నిర్వహిస్తున్న మిగతా 2లో..



# దొరల ప్రభుత్వానికి స్వస్తి పలకాలి





(మొదటిపేజీ తరువాయి..)

కార్యకర్తలు భారీ ఎత్తున డబ్బు ముగించుకుంటూ, పటాసులు పేలుస్తూ కసిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి జై కొడుతూ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. సభా ప్రాంగణం వేలాది మందితో కిక్కిరిసిపోయింది. కల్వకుర్తి పట్టణంలో ఎటు చూసినా కాంగ్రెస్ జెండాలు, ఫ్లెక్సీలు దర్శనమిచ్చాయి. ఈ బహిరంగ సభకు నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధ్యక్షతన వహించాడు. ఈ బహిరంగ సభకు యువదేస్కానేత రాహుల్ గాంధీ రావడంతో రాహుల్ గాంధీ జిందాబాద్, చేతి గుర్తుకే మన ఓటు, రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ ఒక్కసారి సభా ప్రాంగణం కేరింతలతో మారుమరోగింది. కాంగ్రెస్ అతిరథ మహానేతలు సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం సభా ప్రాంగణంలో ప్రజలను ఉద్దేశించి రాహుల్ గాంధీ సంతోషం వ్యక్తం పరుస్తూ మాట్లాడారు. ఇవాళ కల్వకుర్తి పట్టణంలో నా తెలంగాణ ప్రజలను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని రాహుల్ గాంధీ ప్రజలను ఉద్దేశించి సంబోధిస్తూ మాట్లాడారు. కొట్లాడి, పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో దొరల బందీలు బానిస అయిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి ఈ ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రం, దేశంలో అవినీతి పాలనకు అంతమొందించే రోజులు దగ్గరపడ్డామన్నారు. టిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం పార్టీలు ఏకమై ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఈ ఎన్నికలు దొరల తెలంగాణ,

ప్రజల తెలంగాణ మధ్య జరగబో తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంను త్యాగాల, ఉద్యమాల పటిమంగా సోనియమ్మ ఇవ్వడం జరిగిందన్నారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో దొరల కుటుంబ పాలన రాజ్యమేలుతుం దని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్ల రూపాయలు దండుకున్న కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. గత 50 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రాజెక్టులు నిర్మిస్తే నేటికీ చెక్కుచెదరలేదని గుర్తు చేశారు. కట్టిన ప్రాజెక్టు కోట్ల వ్యాయంతో నిర్మిస్తే కుంగిపోవడం మీ అభివృద్ధికి నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు ప్రజలు నిలువు తోపెటు చేస్తూన్నరన్నరు. 2040 సంవత్సరానికి ప్రజలపై ఒక్కొక్కరికి రూ. 1 లక్ష పైచిలుకు భారం పడుతుందన్నారు. నాగార్జునసాగర్, జూరాల, సింగూరు ప్రాజెక్టులు కట్టిన ఘనత కాంగ్రెస్దే అన్నారు. ధరణి ఫోల్డర్ ద్వారా పేద ప్రజల రైతులకు రూ.20 లక్షలు అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో లాభాలు ఒక కుటుంబానికి మాత్రమే చెందుతున్నాయని తెలిపారు. నష్టం మాత్రం తెలంగాణ ప్రజలకు జరుగుతుందన్నారు. విసుగు చెందిన తెలంగాణ ప్రజలు కేసీఆర్ ను ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కెసిఆర్ ఇక బాయ్ బాయ్ అంటూ సభా ప్రాంగణంలో రాహుల్ గాంధీ అనడంతో ప్రజలు కేరింతలు కొట్టారు. ప్రజల కష్టార్జితాన్ని దోచుకున్న





కేసీఆర్ ప్రభుత్వం నయా పైసాతో సహా తిరిగి కక్కిస్తామని గుర్తు చేశారు. సిబిఐ, ఈడి కేసులు కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నాధుడే లేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ స్కీములు అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు ఎనుమూల రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ముఖ్య నేతలు బాలజీ సింగ్ ఠాకూర్, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశిచంద్ రెడ్డి, వివిధ మండలాల జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వేలాది మంది పాల్గొన్నారు.



### రాజకీయాల్లోకి వచ్చింది

# సేవ చేయడానికే..

**రాయపర్తి (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 01:** 35 ఏళ్ళ క్రితం నుండే అమెరికాలో సంపాదించిన సంపాదంతోనే పార్టీల కతీతంగా ఇక్కడి ప్రజలకు ఎన్నో సేవ కార్యక్రమాలు చేపట్టి అండగా నిలిచానని రాజకీయాలలోకి వచ్చింది సేవ చేయడానికి తప్ప దాచు కోవడానికో, దోచుకోవడానికో రాలేదని హనుమండ్ల జాన్సీ యశశ్విని రెడ్డి అన్నారు.రాయపర్తి మండల కేంద్రంలోని పోతిరెడ్డి పల్లి, వాంకుడోతు తండా ,గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ ఇంటింటా ఝాన్సమ్మ కార్య క్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన వారికీ స్థానిక కాంగ్రెస్ శ్రేణులు మహిళలు బతుకమ్మలు కోలాటాలతో డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలికారు .అనంతరం ఈ కార్యక్రమాన్నుద్దేశించి యశస్విని రెడ్డి మాట్లాడుతూ నేను అమెరికాలో ఉన్నప్పటికీ ఇక్కడే పుట్టాను . ఇక్కడే పెరిగాను..నా గతమంతా ఇక్కడే భవష్యత్తు అంతా ఇక్కడేనని నా శేష జీవితమంతా ప్రజాసేవకే అంకితమని తెలిపారు.ఆడబిడ్డగా మీ ముందుకు వచ్చా నన్నాదరించి ఆశీర్వదించి గెలిపిస్తే ఐదేళ్లు మీకు అండగా ఉండి మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టి మేలు చేస్తానన్నారు. అధికార పార్టీ భయభ్రాంతులకు గురిచేసిన ఎవరు భయపడవద్దని మీకు అండగా నేనున్నానని అన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకొని తెలంగాణ రాష్టాన్ని ప్రకటించిన ఘనత ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీకే దక్కిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ ఆరు గ్యారంటీల సంక్షేమ ఫలాలను అందిస్తామన్నారు .తెలంగాణాలో చరిత్ర సృష్టించేందుకు కాంగ్రెస్ సిద్ధమైందని సబ్బండ వర్గాల సంక్షేమం కోసం ఖమ్మం లో జరిగిన బహిరంగ సభలో డిక్లరేషన్ చేసిందని గుర్తు చేసారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్ స్థాయి నుండే కష్టపడి నన్ను గెలిపిస్తే , ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం నాకు వచ్చే వేతనం మొత్తాన్ని నియోజకవర్గ ప్రజల కోసమే ఉపయోగిస్తామన్నారు . అనంతరం ఆర్ అండ్ ఆర్ సుభాష్ తండా కు చెందిన బిఆర్ ఎస్ కార్యకర్తలు ఝాన్సీ యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

## మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్ గూటికి

# కాంగ్రెస్, బీజేపీ నాయకులు

(మొదటిపేజీ తరువాయి..)

తాజాగా పాలకుర్తి మండలం ముత్తారం గ్రామం గుట్ట కింది తండాకి చెందిన బంజారా నాయకులు10 మంది, లక్ష్మినారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సమ్మన్న, సోమయ్య, యాదగిరి పాలొగొన్నారు.. తొర్రూర్ మండలం కంఠయపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, తొర్రూర్ మున్సిపాలిటీ ఐదవ వార్డ్ దుబ్బ తండాకి చెందిన కాంగ్రెస్, బిజెపి నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్లో చేరారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం కోసం పని చేయాలని కోరారు. ఎన్నికల తర్వాత వారి వారి గ్రామాల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

## బీఆర్ఎస్‌కు దివ్యాంగుల

# సంపూర్ణ మద్దతు



(మొదటిపేజీ తరువాయి..)

ఇంటింటి ప్రచారం సందర్భంగా పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు పాల్గొన్నారు. ముందుగా గ్రామ శివార్లో ఉన్న లింగమయ్య స్వామికి బిఆర్ఎస్ పార్టీ నేతలు ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా పార్టీ నాయకులతో పాటు దివ్యాంగులు కూడా ముందుకు వచ్చి మా మద్దతు ఎప్పుడు బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందన్నారు.



అచ్చంపేటలో ముచ్చటగా మూడవసారి ఎమ్మెల్యేగా గువ్వల బాలరాజు గెలిపించేందుకు మా వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మన్ననూరు గ్రామానికి చెందిన కొంతమంది యువకులు ఎమ్మెల్యే గువ్వల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నిమ్మల శ్రీనివాసులు,సీనియర్ నాయకుడు మహేందర్ గౌడ్, గ్రామ అద్యకుడు పోల సతీష్, ప్రధాన కార్యదర్శి మంతటి బాలస్వామి, నాయకులు మంతటి వెంకటరమణ, జనార్ధన్, దివ్యాంగులు జోగరాంలతో పాటు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# తెలంగాణలో కాంగ్రెస్ విజయఢంకా మోగాలి

- అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్‌కు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పి తీరాలి
- నిధులు నియామకాలు ఉద్యోగాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం
- ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 స్థానాలు కాంగ్రెస్ ను గెలిపించుకుందాం
- ప్రాజెక్టులు కట్టిన ఘనత కాంగ్రెస్ దే
- ఈ ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చిన ఘనత జైపాల్ రెడ్డి
- కల్వకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి
- తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి





**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ నవంబర్ 1:**

తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరుణంలో ఎంతో మంది అమరుల త్యాగాల ఫలితంగానే నాడు సోనియమ్మ ముందుచూపుతో ఆలోచించి తెలంగాణ రాష్ట్రాన్ని తునప్రాయంగా ఇవ్వడం జరిగిందన్నారు. అలాంటప్పుడు సోనియమ్మ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ విజయ డంక మోగించాలని రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలోని కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభకు దేశ యువ నాయకుడు, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా రావడం జరిగింది. ముందుగా రాహుల్ గాంధీకి కాంగ్రెస్ అగ్ర నేతలు సభా ప్రాంగణం పై ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బహిరంగ సభను ఉద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..... సాధించుకున్న తెలంగాణలో దొరల కుటుంబ పాలన రాజ్యం మేలుతుందని, దొరల పాలకు చమర గీతం పాడాలన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి మీ యొక్క అమూల్యమైన ఓటు ద్వారా బుద్ధి చెప్పి తీరాలన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా కసిరెడ్డి నారాయణరెడ్డిని ఓటరు మహాశైలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించి తీరాలని ప్రజలను కోరారు. మీ ప్రాంత వాసిని, కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిని, నల్లమల్ల బిడ్డను, మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారిని ఏఐసిసి అధ్యక్షురాలు సోనియమ్మ నన్ను నమ్మి పిసిసి అధ్యక్షుడిగా నియమించి ఎన్నో బాధ్యతలు పెట్టి ముందుకు నడిపించాలని కోరడం జరిగిందన్నారు. ఒక్కసారి మీ నిండు మనసుతో ఆలోచించి కాంగ్రెస్ ను అత్యధిక మెజారిటీతో ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి ఏంటో చేసి చూపెడతానని ఈ సందర్భంగా ప్రజానీకానికి భరోసా ఇచ్చాడు. ఆరు గ్యారెంటీ స్కీములతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు దగ్గర చేకూరే విధంగా ప్రవేశపెట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గెలిచిన వెంటనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. ఈ ప్రాంత నాయకుడు కల్వకుర్తి కి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చిన మహా నాయకుడు జైపాల్ రెడ్డి అని కొనియాడారు. పాలమూరు జిల్లా నేటికీ వలసల జిల్లాగా ఉందని బీఆర్ఎస్ పార్టీ పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ పేద ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇస్తామని కల్లబొల్లి మాటలకు పరిమితమయ్యారని విమర్శించారు. పేద ప్రజలను అక్కున చేర్చుకుని ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాజకీయ భవిష్యత్తును తృణప్రాయంగా ఎమ్మెల్యే పదవిని కాదనుకొని పార్టీ కోసమే అంకితం అయిన చల్ల వంశీచందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కడుపులో దాచుకుంటుందన్నారు. సుంకిరెడ్డి రాజేందర్ రెడ్డి భవిష్యత్తున్న నాయకుడన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో ప్రాజెక్టులు కట్టిన ఘనత ఉందన్నారు. బంగారు తెలంగాణ కాదు ఇది బాధలను తెలంగాణగా నిఖిల్ చిన్న ఘనత కేసిఆర్ కుటుంబానికి దక్కిందన్నారు. పాలమూరు జిల్లా ఎడారిగా మారిందన్నారు. బాయ్ బాయ్ కెసిఆర్, కాంగ్రెస్ రావాలంటూ నినాదాలతో సభా ప్రాంగణం కోరక్తించింది. తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు లక్షల కోట్ల రూపాయలు పెట్టి ప్రాజెక్టును కడితే కృంగి శిధిలవేస్తాకు చేరడం సిగ్గుచేటు అన్నారు. కల్వకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసి ఎమ్మెల్సీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించి తీరాలని ప్రజానీకాన్ని కోరారు.

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. దేశ యువ నేత ఏఐసిసి ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు దాదాపు 1500 కిలోమీటర్లు పై చిలుకు జొడో పాదయాత్ర చేసిన ఘనత దేశంలో రాహుల్ గాంధీ అన్నారు. ఆనాడు గిరిజన తండాలలో, ఆదివాసి గుడాలలో కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఉండి సంబంధం చేర్చుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీములు ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయి అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నది నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో వచ్చిందన్నారు. ఇప్పటికైనా మన కలలు నిజం కావాలంటే సమయం ఆసన్నం అయింది కనుక ప్రతి ఒక్కరూ ఈ రానున్న ఎన్నికల్లో ప్రజానీకం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి, బీఆర్ఎస్ పార్టీకి తరిమి కొడదామని ప్రజలకు పిలుపునిచ్చారు. మనం కలలుగన్న నిజమైన తెలంగాణ కావాలనుకుంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించి తీరాలన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలనను మీ ఓటు ద్వారా అంతమోదించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 2018 నుండి నేటి వరకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నియోజకవర్గ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఘాటుగా విమర్శించారు. అభివృద్ధి అంటే ఏంటో కాంగ్రెస్ పార్టీ ద్వారా చేసి చూపెడతామని సవాల్ విసిరారు. కే ఎల్ ఐ సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో కల్వకుర్తికి డిగ్రీ, పీజీ, పాలిటెక్నికల్ కాలేజీ లను ఏర్పాటు చేస్తానని నిరుద్యోగ యువత మభ్యపెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉన్నత చదువులు చదువుకునే వారికోసం డిగ్రీ, పీజీ, పాలిటెక్నికల్ కాలేజీ లను వెంటనే ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని ఓటరు మహాశయులను సభాముఖంగా కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అతిరథ మహా నేతలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కుటుంబం, వేలాదిగా తరలివచ్చారు.

---

## బీఆర్ఎస్ బూటకపు ప్రచారం

# మానుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెవిటి సధాకర్

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 01:**



బిఆర్ఎస్ పార్టీ నాయకులు బూటకపు ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెవిటి సధాకర్ అన్నారు. మండలంలోని హరిపిరాల గ్రామంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మొదటిసారి జరిగిన ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రెండవసారి ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ అమలు అమలు చేయకుండా మళ్లీ మూడోసారి అధికారంలోకి రావడానికి బూటకపు హామీలు చేస్తూ ప్రజలను మోసం చేయాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్ ఏరియా లో తెలంగాణ ప్రభుత్వం సక్రమంగా మూడు గంటల కరెంటు అందించడం లేదని టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడితే దానికి బిఆర్ఎస్ నాయకులు మూడు గంటల కరెంట్ సరిపోతుందని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని వక్రీకరించి మాట్లాడుతున్నారన్నారు. ఈ మధ్యకాలంలో టిపిసిసి మాజీ అధ్యక్షుడు ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి రైతు బంధు రైతులకు ఉపయోగం లేని సమయంలో ఇస్తున్నారని మాట్లాడితే దానిని వక్రీకరించి కాంగ్రెస్ పార్టీ రైతుబంధు వద్దని మాట్లాడుతున్నారని ప్రచారం చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మాట తప్పదని రాబోయే కాలంలో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు అమలు చేస్తుందన్నారు రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతుబంధు 15వేలు, కౌలు రైతులకు 12 వేలు, రైతులకు సబ్సిడీ ఇస్తుందన్నారు. రాహుల్ గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ డిక్లరేషన్ అమలు చేస్తుందన్నారు. పాలకుర్తిలో మార్పు రావడం కోసం ప్రజలు యువ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి బలపర్చిన ఆమె కోడలు స్థానికురాలు బీటెక్ చదువుకున్న యువ నాయకురాలు పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన యశస్విని రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు.

---

## సంబండ వర్గాల హక్కును చేర్చుకునే పార్టీ

# బహుజన సమాజ్ వాది పార్టీ

- కొల్లాపూర్ కోటపై నీలి జెండా ఎగరడం ఖాయం
- ప్రజలు ఆదరిస్తు, ఆశీర్వదిస్తున్నారు
- రాష్ట్రం, నియోజకవర్గంలో నీలి జెండా ఎగరడం ఖాయం
- బి.ఎస్.పి రాష్ట్ర అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెంటే ప్రయాణం
- కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి గగనం శేఖర్

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, నవంబర్ 1:**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంబండ వర్గాల ప్రజానీకం బహుజన సమాజ్ వాది పార్టీ నీలి జెండా వైపు ఎదురు చూస్తున్నారని, నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ కోటపై నీలి జెండా ఎగరవేయడం ఖాయం అని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గగనం శేఖర్ అన్నారు. బుధవారం గగనం శేఖర్ ఫోకస్ న్యూస్ తో ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ఏడు మండలాలలో 140 గ్రామాలను బహుజన సమాజ్ వాది పార్టీ తరపున తిరగడం జరిగిందన్నారు. అన్ని గ్రామాలలో అన్ని వర్గాల ప్రజలు విసుకు చెందిన ప్రజల సంపూర్ణ మద్దతు బిఎస్పి పార్టీకి ఏనుగు గుర్తుకు ఓటేస్తామని ప్రజలు అంటున్నారు. రాష్ట్ర బీఎస్పీ అగ్రనేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సారథ్యంలో అన్ని వర్గాల ప్రజలకు ఎమ్మెల్యే అభ్యర్థి పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. బీసీ వర్గానికి చెందిన 25 మందికి ఇప్పటికే ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కేటాయించారన్నారు. మక్తల్, దేవరకద్ర నియోజకవర్గం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించడం జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకునే ఏకైక పార్టీ బీఎస్పీ అన్నారు. మహిళలకు సమోచిత స్థానం కల్పించిన ఘనత బిఎస్పీకి దక్కిందన్నారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో ఇప్పటివరకు రాష్ట్రంలో 70 సీట్లను ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించారని తెలిపారు. గ్రామా లలో ప్రజలు ఆశీర్వదిస్తూ, ఏనుగు గుర్తుకు ఓటు వేసి నీలురంగు జెండాను ఎగరవేస్తామని ప్రజలు ముందుకొస్తున్నారన్నారు. 70 ఏళ్ల పాలనలో ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై ఘాటుగా గగనం శేఖర్ విమర్శించారు. దేశం, రాష్ట్రంలో నీలి జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వెనుకబడి ఉన్న వర్గంలో ఉన్న నన్ను ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో బీఎస్పీ పార్టీ జనరల్ నూతన అభ్యర్థిగా కొల్లాపూర్ నియోజకవర్గానికి నన్ను ఎన్నుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నా వంతు బిఎస్పి పార్టీ కోస నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు గ్రామాలలో ఆశీర్వదించి ముందుకు తీసుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఓటు వేయకపోవడం సామాజిక నేరం

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక**

**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 01:**







ఓటు హక్కు పొందడమే కాకుండా ఓటు హక్కు వినియోగించుకోకపోవడం అత్యంత బాధాకరమని సామాజిక నేరంగా పరిగణించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక అన్నారు. ఐ డి ఓ సి లోని గార్డెన్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వీప్ ప్రోగ్రాంలో భాగంగా ఏర్పాటు చేసిన యంగ్ ఓటర్స్ అవేర్నెస్ క్యాంప్ సమావేశంలో డోర్నకల్ నుండి 20 మంది అంబాసిడర్స్ మహబూబాబాద్ నుండి 26 మంది అంబాసిడర్స్ పాల్గొనగా కలెక్టర్ ఓటర్ చైతన్యంపై ఎస్.టి కోయ భాషలో రూపొందించిన సిడిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... యువత ఓటు హక్కు పొందడంలో చూపిస్తున్న చొరవను అభినందిస్తూ సమాజంలో వేగవంతంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలన్న సమాచారాన్ని తీసుకెళ్తున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధం అన్నారు భారతదేశంలో 141 కోట్ల జనాభా లో 70 శాతం మాత్రమే ఓటర్లు ఉన్నారన్నారు ప్రతి వంద మందికి 18 సంవత్సరములు దాటిన వాళ్ళు 70 శాతం ఓటు హక్కు పొందడం జరిగిందన్నారు ఓటు హక్కు నమోదు శాతం 95 శాతం మేర పెరిగిందని అందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందిస్తూ దేశ భవిత యువత చేతిలోనే ఉందనేది మర్చిపోరాదని 100% ఓటింగ్ జరిగే విధంగా కృషిచేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్నారు ప్రతి నియోజకవర్గంలో 2.50 లక్షల మంది ఓటర్లు ఉన్నారని యువతకు తెలియజేశారు గతంలో 21 సంవత్సరంలో ఉన్నవారికి ఓటు హక్కు కల్పించడం జరిగిందని దానిని 18 సంవత్సరములకు తగ్గించడం రాజ్యాంగం తీసుకున్న నిర్ణయానికి ప్రతి ఒక్కొక్కరూ అభినందించాలన్నారు. అనంతరం యువతకు బ్యాడ్జీలను మెమెంటోలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ డిఆర్డిఓ సన్యాసయ్య జడ్పీ డిప్యూటీ సీఈవో నర్మదా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఓటు హక్కు పొందిన యువత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో వీడియో ఫోటోగ్రాఫర్స్‌ను వినియోగించుకోవాలి

- **వీడియో ఫోటోగ్రాఫర్ పల్లె దయాకర్ గౌడ్**

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 01:**



రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో గత కొన్ని సంవత్సరాల నుండి ఎలక్షన్ డ్యూటీ లో ఫోటోగ్రాఫర్స్ మిత్రులు వీడియో గ్రాఫర్స్ గా విధులు నిర్వహిస్తున్నారు కానీ ఈ ఎన్నికల్లో మా సేవలు వినియోగించుకోకుండా సిబ్బందిచే ఫోటో వీడియో తీపించడం సబబు కాదని ఫోటో ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ కమిటీ మెంబర్ పల్లె దయాకర్ గౌడ్ అన్నారు ఆయన మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ విఎంసి చెక్ పోస్టుల దగ్గర గవర్నమెంట్ అధికారులతో వీడియో గ్రాఫి ఎలక్షన్లో ఎమ్మెల్యే అభ్యర్థి ఖర్చు చేసే వ్యాయాన్ని లెక్కగట్టలోనూ ఎవరైనా మద్యం పంపుతున్నారా ఎలక్షన్ కోడ్ ను ఉల్లంఘిస్తున్నారా అనేదాన్ని వీడియో గ్రాఫర్ చేస్తూ పై అధికారులకు వీడియోగ్రఫీని చేసి కొన్ని సంవత్సరాల నుండి ఇస్తున్నాము..కానీ ఇప్పుడు వీడియో గ్రాఫిక్ గురించి తెలియని జూనియర్ అసిస్టెంట్ మరియు ప్రభుత్వ సిబ్బందికి కెమెరా గురించి అవగాహన లేని వారికి కెమెరాలు ఇచ్చి వీడియో గ్రాఫి చేయిస్తున్నారు. ఇలా చేయించడం తో మేము వృత్తిని నమ్ముకుని బతుకుతున్న మాకు నష్టం జరుగుతుందని అన్నారు. అన్ని జిల్లాల్లో ఎలక్షన్ డ్యూటీ లో ఫోటోగ్రఫీ వృత్తిలో ఆరితేరిన వీడియో గ్రాఫర్లే వీడియో తీస్తున్నారు కానీ మహబూబాబాద్ జిల్లాలో 15 నుండి 20 రోజులుగా జిల్లా అధికారులు వీడియో గ్రాఫర్లతో వీడియో తీయించి ఇప్పుడు వీడియోగ్రాఫర్లు తమకు రోజుకు ఎంత డబ్బులు కట్టిస్తారని అడగడంతో ఈ వీడియో గ్రాఫర్లను తీసేసి వీడియో గ్రాఫి పై అవగాహన లేని తమ సిబ్బందికి కెమెరాలు ఇచ్చి వీడియో తీపిస్తూ అసలైన వీడియో గ్రాఫర్ల పొట్ట కొడుతున్నారు..ఇప్పటికైనా ఉన్నతాధికారులు దీన్ని పున పరిశీలన చేసి నిజమైన వీడియో గ్రాఫర్లచే వీడియోగ్రఫీ చేయించి నాకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# కార్యకర్తలే మా బలం..

- **ఏ పార్టీకి లేనంత బలగం బీఆర్ఎస్‌కు ఉన్నది..**
- **నాయకులతో సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి..**

**జనగామ(నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 01:**







మా బలం, బలగం బీఆర్ఎస్ సైన్యమేనని ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం జన గామ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బూత్ కమిటీల సమావేశానికి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు.ఏ పార్టీకి లేనంత కార్యకర్తలున్న పార్టీ బీఆర్ఎస్ అని గర్వంగా చెప్పుకుంటా మన్నారు.క్రమశిక్షణ గల బీఆర్ఎస్ పార్టీ సైనికులు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమయ్యేలా ఎంతో కృషి చేస్తున్నా రని కితాబిచ్చారు. పదేండ్లలోనే 60ఏండ్ల అభివృద్ధి సాధించా మని, ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేశామన్నారు. మరో సారి అఖండ విజయం సాధించడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని మరింత విస్తృతంగా ప్రజలకు తెలియజేయాలని నేతలు, కార్యకర్తలకు సూచించారు. క్షేత్రస్థాయిలో మిగతా పార్టీల నేతలకు కనీసం ఏజెంట్లు కూడా దొర కని పరిస్థితి ఉందని, అయినప్పటికీ పోలింగ్ వరకు పార్టీ కేడర్ అప్రమత్తంగా ఉండాల న్నారు.

**మ్యానిఫెస్టోపై ప్రజలకు అవగాహన**

మ్యానిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించాలని అభ్యర్థి పల్లా అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత పదేండ్లలోనే దేశానికి తలమానికంగా మారిందన్నారు. ఇక్కడి పథకాలు బీజేపీ, కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో అమలుకావడం లేదన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే తమకు శ్రీరామరక్ష అని, ఎన్నికల్లో తప్పకుండా బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని ధీమా వ్య క్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నాయన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడే ఏమీ చేయలేని వారు ఇప్పుడేం చేస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తడి, పొడి విధానంతో కాలుష్యాన్ని నివారించవచ్చు

## కో కార్బన్ ఎక్స్ సొసైటీ సంస్థ వైస్ చైర్మన్ కార్తీక్ రావు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 01:** తడి పొడి విధానంతో కాలుష్యాన్ని నివారిం చవచ్చుని ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వైస్ చైర్మన్ కార్తిక్ రావు అన్నారు. బుధవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ మరియు కార్బన్ ఎక్స్ సొసైటీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల ఆధ్వర్యంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఎండి రమేష్ అధ్యక్షతన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్ కార్బన్ ఎక్స్ సొసైటీ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ వైస్ చైర్మన్ కార్తీక్ రావు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో రోజు రోజుకు పర్యావరణం పెరుగుతున్న దిశలో వాతావరణ కాలుష్యం కాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అందులో భాగంగానే రైతాంగం పండించే పంటలలో భాగంగా లో భాగంగా వరి క్షేత్రస్థాయిలో దేశంలో ఎక్కువ రైతులు పనిచేస్తున్నారని, అందులో భాగంగా వరి నాటు వేసిన క్రమంలో 15 రోజులు తర్వాత నీటిని ఆదుతూ పాల్తూ పాల్తూ తడి పొడి విధానంలో చేయాలని సూచించారు. దీనివల్ల మిథైన్ వాయువులు తగ్గించడంతో వై పిలుకముక్కకు గట్టిగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ ఏవో కుమార్, హరిపిరాల,చీకటయపాలెం సర్పంచ్లు రావుల మమత -జగదీశ్వర్ రెడ్డి, బూర్గుల సరోజన బివెంకన్న, ఎంపిటిసి వల్లపు గోపమ్మ మల్లయ్య, చేయూత సంస్థ ప్రతినిధులు శ్రీదేవి, భాస్కర్ చారి, మహేష్ ,నాగరాజు, మురళి, కార్తీక్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

